రాగం: బిలహరి

తాళం: తిశ్ర ఆది

చేపట్టి మమ్ముగావు శ్రీనరసింహ నీ
శ్రీపాదములే దిక్కు శ్రీనరసింహ

1. చెలగు వేయిచేతులు శ్రీనరసింహ
చిలికేటి నగవుల శ్రీనరసింహ
సిలుగులేనిమంచి శ్రీనరసింహ నీ
చెలి దొడెక్కించుకొన్న శ్రీనరసింహ

2. క్షీరసముద్రమువంటి శ్రీనరసింహ దైత్యు
జీరిన వజ్రపుగోళ్ళ శ్రీనరసింహ
చేరి ప్రహ్లాదునిమెచ్చే శ్రీనరసింహ నుతిం-
చేరు దేవతలు నిన్ను శ్రీనరసింహ

౩. శ్రీవనితతోమెలగు శ్రీనరసింహ
చేవదేరె నీమహిమ శ్రీనరసింహ
శ్రీవేంకటాద్రిమీది శ్రీనరసింహ సర్వ
జీవదయాపరుడవో శ్రీనరసింహ